సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

మంగళవారం | 28 నవంబర్ 2023 | పేజీలు 8

## ప్రధాని నరేంద్ర మోడి వీడ్కోలు పలికిన అధికారులు



**రేణిగుంట, మేజర్ న్యూస్:**

తిరుమల శ్రీవారిని దర్శించుకుని సోమవారం తిరుగు ప్రయాణమైన భారత ప్రధాని నరేంద్ర మోడి. ఈయనకు రేణిగుంట విమానాశ్రయంలో సాదర వీడ్కోలు పలికిన ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్.జవహర్ రెడ్డి, డిజిపి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి సాదర వీడ్కోలు పలికారు.

## దళిత శంఖారావం సమావేశాన్ని విజయవంతం చేయండి

### - పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**


చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున జరగబోవు జిల్లాస్థాయి దళిత శంఖారావం సమావేశానికి సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ అధ్యక్షతన బీసీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సర కాలంలో వైసిపి

మిగతా 2 లో

### మాజీ సైనికులపేరుతో..

# భూ బకాసురులు

- భూ ఆక్రమణకు అన్నీతానై నడుపుతున్న వెలుగులోకం...
- వూట కుంటాను సైతం పూడ్చివేసిన కబ్జదారులు...
- పాలకపక్ష ఓ డివిజన్ అధ్యక్షుడి అండదండలు....





**తిరుపతి ప్రతినిధి , మేజర్‌న్యూస్:**

రిజర్వ్ ఫారెస్ట్ కానప్పటికి అడవిచెట్లతో నిండిన భూమి కాబట్టి దాని వినియోగంలో తగిన విచక్షణను పాటించాలని సుప్రీంకోర్టు, జాతీయహరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారి అండదండలతో పట్టాలు తెచ్చుకున్నాం

మిగతా 2 లో

రామచంద్రాపురం మండలం, నెత్తకుప్పం గ్రామపంచాయతీలో రెవెన్యూ భూములపై భూ బకాసురుల కన్నుపడింది.దీనికి తోడువెలుగుశాఖలో పనిచేస్త పజ్రాపత్రినిధికి పిఎగా చెప్పకుంటన్న ఓవ్యక్తి అన్నీతానే కబ్జదారులకు ప్యకేజీతో అండదండలు అందిస్తున్నట్ట విశ్వసనీయ సమాచారం.దీనికంతటికి అధికార పార్టీకీ చెందిన ఓ డివిజన్ అధ్యక్షుడు దర్శకత్వం వహించటం సర్వత్ర చర్చినీయాంసంగా మారింది. రోడ్డుకి ఒకవైపు రిజర్వు ఫారెస్ట్ ఉండగా మరోవైపు సైతం అటువంటి రకమైన చెట్లు పొదలతో నిండిన గుట్టలు ఉన్నాయి. ప్రత్యామ్నాయ వనీకరణకు అవి ఎంతో అనువుగా ఉంటూ వన్యప్రాణుల సంరక్షణకు అవసరపడతాయి. అయితే అధికారులు అండదండలతో కొంతమంది తమకు ఈస్థలం ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో కలెక్టర్ పట్టా ఇచ్చారు అని చెప్పుకుంటూ ఎక్సవేటర్లతో గుట్టలను గుల్ల చేస్తూ దాదాపు 25 హెక్టార్లకు పైగా పచ్చదనాన్ని నాశనం చేస్తున్నారు.వాటర్ షెడ్ నిధులతో మూగజీవాలు, వన మృగాల కోసం నిర్మించిన వూట కుంటాను కూడా ఆకమ్రించి పూడ్చివేయటం స్థనికుల ఆగప్రానికి గురౌతూవుంది.

### మాఊరికి రేషన్ బండి

# వస్తే బాగుండు

### - అని గిరిజనుల ఆవేదన - గిరిజన ప్రాంతాలలో ప్రజాపంపిణీ వ్యవస్థపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



సంతోషం కోల్పోతున్న సంతోషపురం గిరిజన కాలనీ ప్రజలు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ప్రజాపంపిణీ వ్యవస్థలో నూతన విధానాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. చౌక బియ్యం నిత్యావసర సరుకులు ఇంటింటికి అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇందుకు మొబైల్ వాహనాలను సిద్ధం చేసింది.కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. నిరుద్యోగ యువతకు సబ్సిడీతో వాహనాలను అందించింది.ప్రతిరోజుకు కనీసం 90 మందికి సరుకులు ఇవ్వాలని, 18 రోజులు సరుకులు అందించాలని ప్రభుత్వం తెలిపింది.కానీ ఇందుకు భిన్నంగా వరదయ్యపాలెం మండలం లోని కురింజలం పంచాయతీ లోని, సంతోషపురం,గోవిందప్పరెడ్డి దరఖాస్తు గిరిజన కాలనీలో కొన్ని నెలలుగా రేషన్ బండి రాకుండా సంతోషం కరువయ్యింది.కాలి నడకన పొలాలపై అడ్డదారిలో మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి తీసుకో రావాలి,లేదంటే వరదయ్యపాలెం చుట్టుకొని వెళ్ళి 10 కిలోమీటర్లు ప్రయాణం

మిగతా 2 లో

## క్రీడాసంబరం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ...



**చిత్తూరుకలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరానికి సంబంధించిన మస్కట్ లోగో పోస్టర్లను సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా

మిగతా 2 లో

## గ్రామ వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** గ్రామ వాలంటీర్లకు నియామక పత్రాలను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గానుగచింత గ్రామ సచివాలయ పరిధిలో ఖాళీగా వున్న 2 పోస్టులకు ఇద్దరిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గానుగచింత గ్రామపంచాయతీకి చెందిన కళ్యాణ చక్రవర్తి, విష్ణు లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజలకు చేరవేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేందుకు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు బాలాజీ, సురేంద్ర నాయుడు, బాబు, శ్రీనాథ నాయుడు, ఉమాపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులపేరుతో... 'భూ బకాసురులు"



**మొదటి పేజీ తరువాయి** అని అక్కడి కబ్జాదారులు వాదిస్తుండడం గమనార్హం. ఎంతో అందమైన, పర్యావరణపరంగా జంతు సంరక్షణ పరంగా ప్రాధాన్యత కలిగిన ఈగుట్టలు సైతం భూభాకాసురుల ఆకలికి మాయమైపోతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, తమ బాధ్యతలు మరిచి అధికార పార్టీ సేవలో తరిస్తున్నారు. ఇప్పటికే పస్త్రుత రెవెన్యూ అధికారి హయాంలో 300 ఎకరాలపైగా దురాక్రమణకు గురై నాయని మండల పజ్రలు బాహాటంగా చెప్పుతున్నారు.

**అడవిలో దీపం పేరుతో రహదారి ఏర్పాటు:**

రామచంద్రాపురం మండలం నెత్త కుప్పం రెవెన్యూ లెక్క దాఖల 429 ఎల్వి పురం గ్రామంలో కోందరు అడవిలో దీపం పెట్టలన్న పేరుతో ప్రభుత్వ భూములకు దారి ఏర్పాటు చేసారు. రామచంద్రాపురం తాశీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు అండదండలు వున్నట్లు సమాచారం. భూదందాలకు తిరుపతి పట్టణంలోని అర్బన్ కార్యాలయంలో నిర్మంచివున్న ఆలయం కేంద్రంగా పని చేస్తుందనేది మండల పజ్రల ఆరోపణలు.మండలంలో రెవెన్యూ పరమైనులు ఏమి కావాలన్న సదరు దేవాలయం హుండీలో కానుకలు సమర్పించు కోవాల్సిందేనని పలువు రైతులు బాహాటంగానే చెప్పుకుంటుండటం కొసమెరుపు.

## మాఊరికి రేషన్ బండి వస్తే బాగుండు



రేషన్ బండి కోసం నెలలుగా ఎదురు చూస్తున్న గిరిజనులు

**మొదటి పేజీ తరువాయి** చేసి తెచ్చుకోవాలి.అలాగే దరఖాస్తు గిరిజన కాలనీ రోడ్డుకు అటువైపు మరో పంచాయతీకి చెందిన దరఖాస్తు హరిజనవాడకు వస్తున్న వాహనం,మా గ్రామానికి ఎందుకు రావడం లేదు,ఎన్నిసార్లు అడిగిన ఇదో వస్తుంది,అదో వస్తుంది అని చెప్తున్నారు తప్ప మా బాధను అర్థం చేసుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన చెందారు.ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ గౌరీ శంకర్రావు దృష్టికి తీసుకెళ్లగా,దీనిపై కంప్లైంట్ చేసి ఉన్నారని,డీలరు వెళ్ళమని చెబుతున్నప్పటికీ,వాహన సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని, సమాచారంను జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి ఉన్నామని,త్వరలో చర్యలు చేపడతామని, డిసెంబర్ నెలలో రేషన్ వాహనం ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో మరికొన్ని చోట్ల కూడా రేషన్ బియ్యం,రెండు,మూడు కిలోమీటర్లు తల మీద మోసుకెళ్ళే పరిస్థితులు ఉంది.సంబంధిత అధికారులు మండలం నందు రేషన్ వాహనం సేవలను సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## క్రీడాసంబరం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడాసంబరాలకు సంబంధించిన పోటీలకు ఈ నెల 27 సోమవారం నుండి నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందని డిసెంబర్ 15వ తేదీ నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం అవుతాయన్నారు.రాష్ట్రంలో తొలిసారి గా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ అంశాలలో డిసెంబర్ 15 వ తేది నుండి 2024 ఫిబ్రవరి 3వ తేది వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనుటకు ఈ నెల 27వ తేదీ నుండి డిసెంబర్ 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందనన్నారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన 15 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు అందరూ అర్హులేనని, ప్రతిఒక్కరూ ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని, రిజిస్ట్రేషన్లు సమీప గ్రామ వార్డు సచివాలయం, వాలంటీర్ ద్వారా నమోదు చేసుకోవాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1902 ద్వారా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ పాల్గొన్నారు.

## దళిత శంఖారావం సమావేశాన్ని విజయవంతం చేయండి

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వం యొక్క అరాచక పరిపాలనలో ఎస్సీలపై జరిగిన దాడులపైన, ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలు, తప్పుడు కేసులు హత్యలు పైన, స్లబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం, ఎస్సీ కార్పొరేషన్ నిధులు రద్దుచేసి ఎస్సీలను మోసం చేయడం పైన, ఎస్సీ లను మరోసారి మోసం చేయుటకు మభ్య పెట్టుటకు సామాజిక ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఎస్సీ సమస్యలపై ఐక్య కార్యాచరణతో భారీ ఎత్తున డిసెంబరు 2వ తేదిన చిత్తూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నందు, ఎస్సీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లోని రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజవర్గ స్థాయి, మండల గ్రామాలలోని ప్రతి ఒక్క ఎస్సీ సోదరుడు, ఎస్సీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై దళిత శంఖారావం సమావేశమును విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి 20 వ డివిజన్ కార్పొటర్ అశోక్, కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్, రాష్ట్ర ఎస్సీ ఉపాధ్యక్షులు థశరథ వాసు, పార్లమెంట్ క్రీస్టయన్ సెల్ అధ్యక్షులు మేషక్, మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శశి కుమార్, ఎస్సీ నియోజకవర్గం అధ్యక్షులు కోదండయ్య, రాజా, మాజీ యం.పి.టీ.సి నటరాజ్ మండలం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, పార్లమెంట్ ఎస్సీ నాయకులు బాలరాజు, రమేష్,గోపి, గోవింద స్వామి, మునిక్రిష్ణ, క్రిస్టియన్ సెల్ నాయకులు జాన్, సురేష్, ఎస్సీ సెల్ నాయకులు సుబ్బరాజులు తదితరులు పాల్గొన్నారు.



### మహాత్మ జ్యోతిరావు పూలే సంస్మ రణ
## దినోత్సవం వేడుకలు విజయవంతం చేయండి
### - బైరెడ్డిపల్లి మండల బీసీ అధ్యక్షులు బి. నటరాజన్

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** నేడు పలమనేరులో టవర్ క్లాక్ వద్ద జరగబోయే మహాత్మ జ్యోతిరావు పూలే133 సంస్మరణ దినోత్సవం వేడుకలకు బైరెడ్డిపల్లి మండలంలోని బీసీ కులం చెందిన వారందరూ రావాలని మండల బీసీ అధ్యక్షులు జి నటరాజన్, ప్రధాన కార్యదర్శి శివ, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, ఉప కార్యదర్శి వెంకటేష్, సలహాదారులు బాబు, బీసీ నాయకులు నారాయణప్ప సుబ్రహ్మణ్యం గౌడ్ వీరి ఆధ్వర్యంలో నేడు బయట నుండి పలమనేరులో జరగబోయే మహాత్మ జ్యోతిరావు పూలే సంస్మ రణ దినోత్సవం విజయవంతం చేసేందుకు మండల ప్రజలందరి తరలిరావాలని పిలుపునిచ్చారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆకాశదీపం కార్యక్రమం
### - తిరుపతి జిల్లా కలెక్టర్ రమణారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం సంధ్యకాలంలో ఆకాశదీపం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి కుటుంబ సభ్యులు, జాయింట్ కలెక్టర్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అధికారులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్.కొత్తపల్లిలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం



**కుప్పం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎన్ కొత్తపల్లి గ్రామంలో సోమవారం దీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేక వాహనంలో డిజిటల్ స్క్రీన్ ద్వారా వీడియోలు ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణబ్ అన్న యోజన, దీన దయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రచారాన్ని చేపట్టారు.

## పాదయాత్రలో నారా లోకేష్ ను కలిసిన నరసింహా యాదవ్



**తిరుపతి, మేజర్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజోలులో సోమవారం యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా నారా లోకేష్ ను టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. వైసిపి నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,కేసులు బనాయించిన యువగళం పాదయాత్ర దేదీప్యమానంగా ముందుకు సాగుతోందని నరసింహ యాదవ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిరుపతి పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పికొడుతున్నారని లోకేష్‌కు వివరించారు.

# తెలుగు దేశం ప్రభుత్వంలోనే బీసీల అభివృద్ధి సాధ్యం

**జిల్లా టిడిపి యాదవ్ సాధికారత అధ్యక్షులు శ్రీధర్**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృధి చెందాలంటే 2024 వ సంవత్సరం లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితేనే అది సాధ్యమవుతుందని టిడిపి యాదవ్ సాధికారత అధ్యక్షులు శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం నగరం లోని స్థానిక తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు చేయనటువంటి ద్రోహం ఆంధ్ర రాష్ట్రంలో అధికార ప్రభుత్వం బీసీలకు చేస్తోందని ఈ ప్రభుత్వం పాలనలో బీసీల జీవితాలు అతలాకుతలం కావడమే కాకుండా వారి బతుకులు ఆర్థికంగా అట్టడుగు స్థాయిలో చేరిపోయిందన్నారు. బీసీల ఓట్లతో గెలుపొందిన ఈ ప్రభుత్వం గద్దెనెక్కిన మరుక్షణ నుండి బీసీల అభ్యున్నతికి చేసింది ఏమీ లేదని అన్నారు. బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని నమ్మబలికి తీరా కార్పొరేషన్లను కులాల వారీగా ఏర్పాటు చేసి కేవలం అలంకార ప్రాయంగా ఆ కార్పోరేషన్లను చేశారని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల కోసం తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 35 శాతం రిజర్వేషన్ కల్పించిందని అయితే ఈ ప్రభుత్వం విస్మరించి కేవలం 27 శాతం మాత్రమే అన్నారు. బీసీ కులాలు అత్యధికంగా ఉండటమే కాకుండా ఓట్ల పరంగా కూడా అధిక శాతం బీసీ లే అన్నారు. అధికారం వారికి కేటాయించిన రిజర్వేషన్ పూర్తిగా అమలు కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. కులాల వారిగా బీసీలందరూ తెలుగుదేశం వైపు మొగ్గు చూపుతూ వారి వారి కులాలతో అధికార ప్రభుత్వంపై దండయాత్ర చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవులు అత్యధికంగా 75 లక్షల మందికి పైగా ఉన్నారని వారి అభ్యున్నతికి గతంలో కృషి చేసింది తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో యాదవ కులాలు అనగారిపోయిందని వారికి కేటాయించిన పశు భూములు ఆక్రమణలకు గురి అయ్యిందని అన్నారు. 75 లక్షల ఉన్న యాదవ కులం పార్లమెంట్ వారీగా లెక్కించిన ఒక్కొక్క పార్లమెంటు లో మూడు లక్షలకు మంది పైగా ఉన్నారన్నారు. యాదవులకు సముచిత న్యాయం కావాలన్నా, వారి బతుకులు బాగుపడాలన్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కావాల్సిందే అన్నారు. యాదవ కులమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన అన్ని కులాలు కూడా తెలుగుదేశం పార్టీ మద్దతు తెలుపుతూ అధికార ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు సైనికుల్లా సిద్ధం సిద్ధమవుతున్నారని అన్నారు.




బీసీ ల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీలో నే సాధ్యమని సమావేశం లో మాట్లాడుతున్న జిల్లా టిడిపి యాదవ్ సాధికారత అధ్యక్షులు శ్రీధర్.

## విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం ప్రారంభం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం గోపి శెట్టిపల్లి పరిధిలో ఉన్న ఎల్ ఆర్ పేట గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం ప్రచార వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై అవగాహన కల్పించడానికి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంచాయతీల్లో డిజిటల్ స్క్రీన్ లో వీడియోల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పిఎం ఆవాస్ యోజన, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి ఎం పోషణ్ అభియాన్, జల్ జీవన మిషన్, స్వామిత్వ, జన ధన యోజన, జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం ప్రణామ్, నానో ఫెర్టి లైజర్ వంటి 17 సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ మురళి యువ పి ఆర్ డి లక్ష్మీపతి, గ్రామ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీడి నెల్లూరు జనసేన ఇన్చార్జ్ యుగంధర్ కోలుకోవాలని పూజలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతి బూత్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. యుగంధర్ త్వరగా కోలుకోవాలని వెదురుకుప్పం ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో జనసేన పార్టీ జనసైనికులు సోమవారం 101 టెంకాయ లను కొట్టి మొక్కుకున్నారు. మండలం జనసేన పార్టీ అధ్యక్షు డు పురుషోత్తం, మండల యువజన అధ్యక్షుడు కావలి సతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, మండ ల ప్రధాన కార్యదర్శి నక్క ముని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా అన్నదానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంభాకం మునికృష్ణారెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ శివ కేశవలకు ఎంతో ప్రీతికైన మాసం కార్తీక మాసం కావడంతో ఈ మాసం ఎంతో విశిష్టత తో కూడి ఉంది కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి నీ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి దేవస్థానంలో భక్తులు కు అన్నదానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ రమణ, గజేంద్ర రెడ్డి, జగదీశ్ రెడ్డి లక్ష్మీపతి, న్యాయవాది జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

## వేద విజ్ఞాన వేదిక శ్రీసిటీ శ్రీవాణి ఆధ్వర్యంలో అలరించిన అన్నమయ్య సంకీర్తనావళి

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:**




చెన్నైలోని వేద విజ్ఞాన వేదిక, శ్రీసిటీ సాహిత్య ఆధ్యాత్మిక వేదిక 'శ్రీవాణి' సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చెన్నైలో జరిగిన అన్నమయ్య సంకీర్తనావళి కార్యక్రమం ఆహుతులను ఎంతగానో అలరించింది. చెన్నై టి-నగర్ ఆంధ్రా క్లబ్ లోని గోదావరి హాల్‌లో రెండున్నర గంటలపాటు సాగిన ఈ కార్యక్రమం వేద విజ్ఞాన వేదిక కార్యదర్శి మధు స్వాగతోపన్యాసం, శ్రీవల్లి ప్రార్థనా గీతంతో మొదలైంది. కార్యక్రమ అధ్యక్షులుగా వ్యవహరించిన వేద విజ్ఞాన వేదిక అధ్యక్షులు జెకె రెడ్డి, తన ప్రారంభ ఉపన్యాసంలో ముఖ్య అతిధులు టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన ప్రముఖ గాయకులు సరస్వతీ ప్రసాద్ ల గొప్పదనాన్ని వివరిస్తూ, వారిని సభకు పరిచయం చేశారు. శ్రీసిటీ-శ్రీవాణి వేదిక ద్వారా ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేద విజ్ఞాన వేదిక స్ఫూర్తితోనే శ్రీసిటీలో శ్రీవాణి ఆధ్యాత్మిక సాహిత్య వేదికను గత ఏడాది ప్రారంభించినట్లు డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. పలు ప్రత్యేకతలతో మంచి పారిశ్రామిక నగరంగా ఎదుగుతున్న శ్రీసిటీలో ఆధ్యాత్మికం, సాహిత్యం, కళలు ఒక భాగం కావాలన్నది తన ఆకాంక్ష అన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రశాంత జీవనానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. ఇది శ్రీసిటీ-శ్రీవాణి సౌజన్యంతో చేపట్టిన అన్నమయ్య సంకీర్తనావళి 3వ కార్యక్రమంగా పేర్కొన్న ఆయన, ఈ కీర్తనలు ఎన్నిసార్లు వినినా, కనినా తనివి తీరదని అన్నమాచార్యుల గొప్పదనాన్ని కీర్తించారు. తాళ్లపాక అన్నమాచార్య విలక్షణమైన రచనా శైలి గురించి తన ప్రసంగంలో వివరించిన భూమన్, అన్నమయ్య 32 వేల కంటే ఎక్కువ సంకీర్తనలను శ్రీ వేంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ రాశాడని, వాటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వచ్చాయని తెలిపారు. అన్నమయ్య కవనంలో తెలుగు పదాల సొగసు తెలుస్తుందని, పలు శృంగార కీర్తనలు రచించారని పేర్కొన్నారు. భక్తి కీర్తనలే కాకుండా, అప్పటి సమాజంలో ప్రబలంగా ఉన్న వివక్ష, మరియూ ఇతర సామాజిక రుగ్మతలను నిరశిస్తూ, సమానత్వాన్ని బోధించడం ద్వారా అన్నమయ్య సమ సమాజ మార్గ దర్శకులుగా నిలిచాడని భూమన్ వ్యాఖ్యానించారు. అనంతరం భూమన్ విశ్లేషించి వ్యాఖ్యానించిన కొన్ని అన్నమాచార్య సంకీర్తనలను గాయకులు సరస్వతి ప్రసాద్ వీనుల విందుగా ఆలపించగా, వాయిద్య కళాకారులు పి.పాండురంగారావు (తబలా), శంకర్ (వయోలిన్), సురేష్ (శృతి) సహకారం అందించారు. "త్రికరణశుద్ధిగా", "ఏ కులజుడైన ఏమీ", "బ్రహ్మం ఒక్కటే పరబ్రహ్మం ఒక్కడే" సహా పలు ప్రసిద్ధ సంకీర్తనల గానాలాపన చేశారు. భూమన్ ను, కళాకారుల బృందాన్ని శ్రీసిటీ ఎండీ సత్కరించారు.

## నేడు మండలంలో దుకాణాలకు సెలవు

**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:**

నేడు అనగా 28 వ తేదీ ఆఖరి మంగళవారం మండలంలోని అన్ని దుకాణాలకు సెలవు. కావున ప్రతి దుకాణదారుడు విధిగా దుకాణములు మూసి, సెలవుకు సహకరించి, మన వ్యాపారస్తుల ఐక్యతను చాటి చెప్పాలని కోరుచున్నామని బైరెడ్డిపల్లి మర్చంట్ అసోసియేషన్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు యువకుడు మృతి



**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట మండలంలోని దొడ్డిపల్లి క్రాస్ వద్ద ఓమ్ని కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామానికి చెందిన బాలాజీ 24 అను వ్యక్తి అక్కడక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు సొంత పనుల నిమిత్తం బైరెడ్డిపల్లి నుండి తన ద్విచక్ర వాహనంపై వి.కోటకు వస్తున్న బాలాజీ దొడ్డపల్లి క్రాస్ వద్ద కు రాగానే వెనుక వైపు నుండి వస్తున్న ఓమ్ని కారు వాహనం అదుపుతప్పి వేగంగా ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో 24 సంవత్సరాల వయసు గల యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం చూపరులను కలచివేసింది. మృతునికి వివాహమైనట్లు తెలిసింది. మృతుని వెంట ఉన్న మరో వ్యక్తి తీవ్ర గాయాలతో బయటపడ్డాడు అతివేగం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాశి సుబ్రహ్మణ్యంకు పరామర్శ

**- మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామ పంచాయతీకి చెందిన కాశి సుబ్రహ్మణ్యం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గత 4 రోజులుగా అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులును మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, ప్రముఖ డాక్టర్ పోతుంగుంట రాజేష్ నాయుడు అమర హాస్పిటల్ లో ప్రముఖ డాక్టర్స్ ను సంప్రదించి సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని కోరారు, అనంతరం వారి బంధువులతో మాట్లాడి మనో ధైర్యం కల్పించారు. వారి వెంట వేమాలయ్య, ముని, హరీష్, రాఘవులు యాదవ్, బింగి బాతదితరులు పాల్గొన్నారు.

# రైల్వే శాఖ అధికార్లు పర్యవేక్షణ కరువు...పూతలపట్టు రైల్వే పట్టాకు

## పగుళు - తప్పిన పెను ప్రమాదం - వూపిరి పీలుసుకున్న ప్రయాణికులు

### - రైల్వే పట్టా పగుళ్లను మరమ్మతులు చేసిన రైల్వే సిబ్బంది

**ఐరాల, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ రైల్వేశాఖ అధికార్లు పర్యవేక్షణ కరువైనందున రైల్వే పట్టాలు పగుళ్ల రావడం స్థానిక రైల్వే సిబ్బంది గమనించడం వలన రామేశ్వరం నుంచి చిత్తూరు మీదుగా తిరుపతి కి వెల్లుతున్న 16780 నెంబరు గల రామేశ్వరం ఎక్స్ ప్రెస్ రైలు ఆగిన సంఘటన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పి.కొత్త కోట సమీపంలో సోమవారం ఉదయం జరిగింది. దీంతో రైలు కు పెను ప్రమాదం తప్పడం తో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయనికికులు కథనం మేరకు సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామేశ్వరం నుంచి రామేశ్వరం ఎక్స్ ప్రెస్ రైలు సోమవారం ఉదయం చిత్తూరు,పూతలపట్టు, పాకాల, పనుపాకం, చంద్రగిరి మీదుగా తిరుపతికి వెళ్ళు తున్న సందర్భంలో పూతలపట్టు పట్టు మండలం పరిధిలోని పి.కొత్తకోట సమీపంలో రైల్వే పట్టాలు పగుళ్ల తీసిన సంఘటనను స్థానిక రైల్వే సిబ్బందిగ మనించిరైలును ఆపివేయడం జరిగింది. అనంతరం ఈసమాచారాన్ని సంచారం తెలుచు కున్న పాకాల రైల్వే శాఖ సిబ్బంది



హుటాహుటిన పి.కొత్త కోటలో సంఘటన స్థలానికి చేసురుకొని రైల్వే పట్టాలను మరమ్మతులు చేసిన తర్వాత రైలు బయలు దేరాటం చేత ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కాణిపాకం ఆలయంలో త్వరలో పలుఅభివృద్ధి కార్యక్రమాలు ప్రరోబొత్సవానికి శ్రీకారం

### - ఆలయ ట్రస్టుబోర్డు సమావేశంలో తీర్మానం



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయం భూ శ్రీవర సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లోఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నూతనంగా జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవాలు శ్రీకారం చుట్టి భక్తులకు అందుబాటులోకి తేవడానికి సోమవారం కాణిపాకం సమావేశం మందిరంలో జరిగిన ఆలయ ట్రస్టుబోర్డు సమావేశంలో తీర్మానం చేశారు. ఈమెరకు ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి అధ్యక్షన సోమవారం కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఆలయ ఈ.వో వెంకటేశు ఆధ్వర్యంలో పాలకమండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది, ప్రధానంగా ఆస్థాన మండపంలో ఆధునీకరణ చేయుట, దేవస్థానం చైర్మన్ మరియు సభ్యుల కార్యాలయము నిర్మాణం, కళ్యాణకట్ట నుండి ఆలయం వరకు , బస్టాండ్ నుండి ఆలయం వరకు శిల్పసంపద ఉట్టిపడేలా రాతితో నిర్మాణం, డిసెంబర్ నెలలో పలు ప్రారంభోత్సవాలకు శ్రీకారం, పలు అంశాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నరసింహులు శెట్టి, గోవర్ధన్, గోపి, రవీంద్రుడు, కొండయ్య, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, జయశ్రీ, ఎక్స్అప్సియో సభ్యులు యన్. సోమశేఖర్ గురుకుల్, ఈ.ఈ వెంకట నారాయణ, ఏఈఓలు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్లు కోదండపాణి, రంగస్వామి, అర్చకులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## మరదు సోదరుల విగ్రహా ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

### - రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ అధ్యక్షులు బుల్లెట్ సురేష్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** మొదలియార్ కుల స్తులైన మరదు సోదరుల విగ్రహా ఏర్పాటుకు చిత్తూరు నగరంలోని స్థానిక గంగినేని చెరువు వద్ద స్థలాన్ని కేటాయించాలని మొదలియార్ల సంక్షేమానికి కమ్యూనిటీ హాల్ భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్‌కు సోమవారం రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ అధ్యక్షులు బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో మొదలియర్ కులస్తులు కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మొదలియార్ సంఘం నాయకులు రాజశేఖర్ మొదలియార్, ఏజీ బాలాజీ, సుందరం మొదలియార్, కార్పొరేటర్లు నవీన్, జ్ఞాన జగదీష్, చిత్తూరు టౌన్ బ్యాంకు చైర్మన్ రామ్ గణేష్, యువనాయకులు బుల్లెట్ అప్పు, గణేష్,ఉదయ్, దినా, శంకర్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే చేయూత



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసలి పేడు గ్రామానికి చెందిన జయరామయ్య ఆదివారం రాత్రి మరణించారు. గ్రామస్తుల ద్వారా ఆకస్మికమృతి చెందారని సమాచారంతో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పేడు మండలం ఇంచార్జ్ గున్నేరు కిషోర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులని పరామర్శించి ఆర్థిక సహాయం రూ.10,000 రూపాయలను అందజేశారు. అలాగే వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిశేఖర్ రెడ్డి, ముని రాజా , మహేష్, %ా% మోహన్ కృష్ణ, సిరి బత్తయ్య ,గ్రామ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రద్దీ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి : కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగర పరిధిలో ప్రమాదాలు నివారణకు రద్దీ ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషన్ హరిత పాల్గొని అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్‌కు 8, స్పందనకు 16 పిర్యాధులు అందాయని ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులును ఆదేశించారు. స్పందన లో వచ్చిన ప్రజా సమస్యలు...టీటీడీ పరిపాలనా భవనం ముందున్న తాత్కాలిక స్పీడ్ బ్రేకర్లలో కొన్నింటిని తొలగించారని, ఇక్కడ వాహనాల స్పీడ్ కంట్రోల్ కొరకు పర్మినెంట్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనే ఫిర్యాదు చేయగా కమిషనర్ స్పందిస్తూ నగరంలో రద్దీ ప్రాంతాలను గుర్తించి, అవసరమైన ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కరకంబాడి రోడ్డు గరుడాద్రి నగర్ వద్ద మట్టి రోడ్డు వెడల్పు చేయాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, కోటకొమ్మల వీధిలో తెలుగు గంగ నీరు రావడంలేదని, ఎస్జీఎస్ కాలేజీ వద్ద మట్టిని అలాగే వదిలి వేయడంతో వాహనాలు దిగుబడుతున్నాయని, అక్కడనే విద్యుత్ లైట్లు వెలగడం లేదని, విశ్వసాయి స్కూల్ స్ట్రీట్ వద్ద రోడ్డు ఆక్రమణకు గురైందని, అక్కారంపల్లి రోడ్డులో రహదారిని విస్తరించి కాలువలు నిర్మించారని, కాలువలను అండర్ డ్రైనేజికి కనెక్షన్ ఇవ్వలేదని ఫిర్యాదులపై కమిషనర్ స్పందిస్తూ సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికార్లు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్, మేనేజర్ చిట్టిబాబు, సూపర్డెంట్లు, డిఈలు, ఆర్.ఐలు, అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లు ప్రధానం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్ చేసుకున్న బాధితులకు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, మంత్రి పీఏ ముని తుకారాం చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం ప్రధానం చేశారు. మండలంలోని బోడిపాటివారి పల్లి గ్రామపంచాయతీ కేవన్ కురవపల్లికి చెందిన గర్భిణీ మహిళ కె. దివ్యకు వేలూరు సీఎంసీలో



గత 4 సంవత్సరాల క్రితం చికిత్స చేయించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీంతో ఆమెకు ప్రభుత్వం నుండి 56 వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్‌ను మంజూరు చేయించారు. అలాగే మోటుమల్లెల గ్రామపంచాయతీ, చిన్నపాపిరెడ్డి గారి పల్లికి చెందిన శివప్రసాద్ రెడ్డి కి కూడా రూ.30 వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు సహాయం అందించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనాథ నాయుడు, సురేంద్ర నాయుడు, కోటా వెంకటరమణ, ప్రకాష్ రెడ్డి, రాజేష్, శశి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్‌ఎన్నికలు,శ్రీకాళహస్తికి అగ్రభాగం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నికలల్లో శ్రీకాళహస్తి డివిజన్ నాయకులకు అగ్రభాగం దక్కింది. పుత్తూరులో సోమవారం యుటిఎఫ్ తిరుపతి జిల్లా రెండవ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలు సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ కు చెందిన సూర్య ప్రకాష్ జిల్లా సహాధ్యక్షులుగా, కె.మోహన్ బాబు, వెంకట కృష్ణ, ఓ.విజయ్ కుమార్ లు జిల్లా కార్యదర్శులుగా, వై. విజయశ్రీ రాష్ట్ర కౌన్సిలర్‌గా, కె.శివ కుమార్, ఓ. దీపిక జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా, ఓ.మునెయ్య జిల్లా ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్‌గా, కే. నరసింహులు జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్‌గా నియమిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లా సహాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ యూటిఎఫ్ ఎన్నికలలో శ్రీకాళహస్తి డివిజన్లోని నాయకులకు జిల్లాలోనే అత్యధికంగా తొమ్మిది పదవులు రావడం హర్షణీయమన్నారు. శ్రీకాళహస్తిలో యుటిఎఫ్ చురుకుగా ఉన్నదనడానికి ఈ సంఖ్య నిదర్శనమని చెప్పారు. సంఘ పటిష్టతకు, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ శ్రేయస్సుకు డివిజన్లోని నాయకులు నిరంతరం నిరంతరం పాటు పడతారని ఈ సందర్భంగా తెలియజేశారు.





## చోడవరం శ్రీ శ్రీ శ్రీ సీతారాములు కుంభాభిషేకం

### - వైయస్సార్ పార్టీ మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి

తొట్టంబేడు, మేజర్‌న్యూస్: తొట్టంబేడు మండలం చోడవరం దళితవాడలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి ఆలయ మహా కుంభాభిషేకం కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి తొట్టంబేడు మండల ఇంఛార్జి పవిత్ర రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రమణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రసాద్, బాల గురవయ్య, సుధాకర్, వంశీ, శంకరయ్య, జనార్ధన్ రెడ్డి, ఎరయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండమల్లేశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వరి స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం నుండి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి దర్శించుకున్నారు. ఆలయం లో మహిళలు దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు కార్యనిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్కంద పుష్కరిలో కార్తీక దీపోత్సవం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని కుమరగిరి కొండపై వెలసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో మొక్కులు తీర్చుకున్నారు. 1000 లీటర్ల నెయ్యితో దీపం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం, స్కంద పుష్కరిణి చుట్టూ దీపం, విద్యుత్ కాంతులతో నిండిపోయింది. అదే విధంగా కార్వేటినగరం ప్రసిద్ధిగాంచిన స్కంద పుష్కరిణి వద్ద వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.స్కంద పుష్కరిణి చుట్టూ కార్తిక దీపోత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానిక భక్తులు దీపాలు వెలిగించారు.అనంతరం వేద పండితులు కుమారస్వామి,శ్యాంసుందర్ ఆధ్వర్యంలో గంగా హారతి, వేదమంత్రాలతో స్కంద పుష్కరని వద్ద హారతి శోభాయనంగా దీపోత్సవం నిర్వహించడం జరిగినది. స్కంద పుష్కరిని వద్ద హర హరా, ఓం నమశివాయ అంటూ దేవదేవుని నామాలతో భక్తులు మార్మోగించారు. ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ కమిటీ సభ్యులు పురుషోత్తం రాజు, అంబరీష్ రాజు, కుమార్ ఆచారి,రోహిత్ రాజు, జగదీష్, స్థానిక భక్తులు యువరాజు, రాజశేఖర్, విజయ్ కుమార్, మోహన్,సుమన్, భక్తులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ ఫిలిమ్స్, రిపోర్టులు రోగులకు అందించాలి

**- తిరుపతి స్విమ్స్ డైరెక్టర్‌కు టీడీపీ నాయకుల విన్నపం**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికే తలమానికమైన తిరుపతిలో గల శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో (స్విమ్స్)లో రోజుకో విధానం పూటకో నిబంధనలు పెట్టడంతో పేద రోగులు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చిత్తూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా సోమవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో స్విమ్స్‌లో పేద రోగులు ఎవరైనా ఎంఆర్ఐ, సీటీ స్కాన్, పెట్ స్కాన్ తీసుకుంటే వాళ్లకి ఫిలిమ్స్‌తో పాటు రిపోర్టులు కూడా చేతికి అందించేవారు. దీనివలన ఇతర వైద్యశాలకు వెళ్ళినప్పుడు ఈ యొక్క ఫిలిమ్స్, ఈ రిపోర్టులు ఎంతగానో ఉపయోగపడేది.. ప్రస్తుతం ఫిలిమ్స్, రిపోర్టులు చేతికి ఇవ్వకుండా కేవలం ఆన్లైన్‌లో మాత్రమే పెడుతున్నామని చెప్పడం వలన, పేద రోగులు ఇతర వైద్యశాలకు వెళ్లినప్పుడు




ఇతర పెద్ద డాక్టర్ని సంప్రదించవలసిన పరిస్థితి వచ్చినప్పుడు, మళ్ళీ కొత్తగా ఎంఆర్ఐ స్కాన్, సీటి స్కాన్, పెట్ స్కాన్లు చేయించుకోవాలంటే అదనపు భారంగా తయారవుతుంది. వేలాది రూపాయలు వసూలు చేస్తున్నటువంటి స్విమ్స్ అధికారులు వారి చేతికి వంద రూపాయల ఫిలిమ్స్ మరియు రిపోర్ట్ ఇవ్వకపోవడం మిక్కిలి శోచనీయం. పూటకు ఒక్క నిబంధన, నిమిషానికి ఒక్క విధానంతో పేద రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత స్విమ్స్ కేవలం చిత్తూరు జిల్లా, మరియు తిరుపతి జిల్లాల,వాసులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇతర జిల్లాల నుండి, పొరుగు రాష్ట్రాల నుండి కూడా రోగులు వైద్యం నిమిత్తం సిమ్స్‌కి వస్తుంటారు. వాళ్ల చేతికి, స్కాన్ ఫిలిమ్స్ రిపోర్ట్స్, ఇవ్వకపోవడం వలన వాళ్లు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఊర్లకు వెళ్ళిన తర్వాత, ఇతర డాక్టర్లు సంప్రదించాల్సి వచ్చినప్పుడు వారి చేతిలో రిపోర్టు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేద రోగుల సంక్షేమం కోసం నిబంధనలో ఉండాలి కానీ... నిబంధనలతో పేద రోగులకి ఇబ్బందులు కలగకూడదన్న విషయాన్ని అధికారులు గుర్తించాలి. తక్షణం పేద రోగులకి, తీసుకున్న రిపోర్ట్స్, ఫిలిమ్స్ వారికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షుడు మేషాక్, జనరల్ సెక్రటరీ సురేష్ బాబు పాల్గొన్నారు.

## మాతమ్మ ఆలయానికి రూ.50వేలు విరాళం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** గణేశ్వర పురం పంచాయతీ లక్ష్మీపురం ఏడడుబ్బు లోని మాతమ్మ గుడిలో పంచలోహ విగ్రహాలకు రూ.50 వేలు విరాళంగా అందించారు. సోమవారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి 50 వేలు నగదును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిద్ధముని రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాణి కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ రాజేష్, పురుషోత్తం నాయుడు, పంచాయతీ అధ్యక్షులు బాబు నాయుడు, భాస్కర్ నాయుడు,ఈశ్వర్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాయకున్ని పరామర్శించిన అధికార ప్రతినిధి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కరుణాకరన్ అనారోగ్యంతో బాధపడుతూ రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరుణాకర్ ను తిరుపతి రుయా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ వర్కింగ్ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం నాయకులు కుప్పయ్య పాల్గొన్నారు.



## ఎస్టీఆర్ లైఫ్ స్టైల్ ఫర్నీచర్ షోరూమ్ ప్రారంభం




షోరూం నిర్వాహకులతో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మార్ పల్లి పోలీస్ స్టేషన్ కూడలి సమీపంలో ఎస్టీఆర్ లైఫ్ స్టైల్ ఫర్నీచర్ షోరూమ్ ను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫర్నిచర్స్ ఏర్పాటు చేశారన్నారు. షోరూంలోని ఫర్నిచర్ ను మోహిత్ రెడ్డి తిలకించి వాటి ధరలు అడిగి తెలుసుకున్నారు. షోరూమ్ లోని ఫర్నిచర్లు మధ్యతరగతి ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా షోరూమ్ జయరాంకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు షోరూం నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నరసింహాచారి, పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

# చెరుకు పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఎం ఎం విలాసం పంచాయతీ పరిధిలో ఉన్న కనకమ్మ కండి గ్రామంలో ఉన్న ఆదర్శ రైతు శివకుమార్ కుమార్, నరసింహారెడ్డి చెందిన రైతులు నూతనంగా రూపొందించిన 13 చెరుకు రకాలతో ఎక్కువ విస్తీర్ణం సాగు చేయబడుతున్న 2003 వి 46 మరియు కో 86032 వేసిన చెరుకు పంటలను వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. ఆర్. పి. వాసంతి, ఎమిరేటస్ శాస్త్రవేత్త డా. ఎన్. వి. నాయుడు మరియు శాస్త్రవేత్త డా. ఎమ్. శ్రీధర్. పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కమతాలలో 2022 మరియు 2023 పంట కాలంలో మొక్క మరియు కార్శి చెరుకు దిగుబడులు రస నాణ్యత పసుపు పచ్చ తెగులు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తి భారతీయ పరిశోధన మండలి వారి ఆర్థిక సహాయంతో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన కేంద్రం పెరుమాళ్ళపల్లి వారి



ఆధ్వర్యంలో పరి రక్షించడం జరిగింది. సాగుకు కావాల్సిన వనరులను ప్రధానంగా విత్తనము, కణజాల వర్ధన పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన మొలకలు ఎరువులు పురుగు మందులు కలుపు మందులు సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు శిక్షణ క్షేత్ర సందర్శకులు ద్వారా రైతులకు అందించడం జరిగిందన్నారు. పరిరక్షించబడిన చెరుకు రకాల్లో 19322,కో14328, 2003,146,టీ.సి. కణ జాల వర్ధన పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం 2008,189, రకాల బహుళప్ రాశనం పొందిన 2003 146 మరియు కో 86032 రకాల కన్నా ప్రతిభావంతమైన రకాలుగా నిర్ధారించడమైనది. అధిక చెరకు మరియు రస నాణ్యాలతో పాటు నీటి ఎద్దడిని మరియు పసుపు పచ్చ తెగులను తట్టుకునే శక్తి కలిగి ఉన్నట్లు గుర్తించడమైనది. ఈ రకాల ప్రతిభను గుర్తించి ఎస్ ఎన్ జె పంచదార కర్మాగారం పరిధిలో ఉన్న రైతాంగం ఆదర్శ రైతుల కమతాల నుండి దివ్వలను సేకరించి పొలాల్లో వ్యాపార సరళి సుమారు 20 హెక్టార్లు సాగు చేస్తున్నట్లు వారు తెలిపారు. రైతాంగం కొత్త రకాల పట్ల ఆసక్తి ఎక్కువ చూపడం వలన ప్రతిభావంతమైన చెరకు రకాల విస్తీర్ణం గత ఏడాది కన్నా పెరిగినట్లు తెలిపారు. వీరి వెంట ఎస్ ఎన్ జె పంచదార మరియు ఉత్పత్తుల కర్మాగారం నుండి ముఖ్య వ్యవసాయ అధికారి సుకుమారన్, దామోదర్ రెడ్డి. రైతులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులుగా బొజ్జ పురుషోత్తం



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్ :** మండలానికి చెందిన బొజ్జ పురుషోత్తం, వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. తనకు జిల్లా కమిటీ నందు స్థానం కల్పించినందుకు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర,జాతీయ ప్రతినిధులకు,తన పేరును ప్రతిపాదించి,బలపరచిన వారికి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు కు, తిరుపతి జిల్లా పరిశీలకులు కోడిపల్లి రాజా, బాధ్యులు నాప కుమారస్వామికి, ప్రోత్సహించిన మన్నెముద్దు శ్రీనివాసులు,గుత్తి త్యాగరాజు కు బొజ్జ పురుషోత్తం ధన్యవాదములు తెలిపారు. తనదైన శైలిలో చేనేత సమాజం అభివృద్ధికి కృషి చేస్తానని, సామాజిక కార్యక్రమాల్లో తన పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

## కురుబ కురుమ వి.కోట మండల అధ్యక్షుడిగా విలేకరి బాలకృష్ణ(బాలు) ఏకగ్రీవ ఎన్నిక

**- యువజన అధ్యక్షుడుగా పవన్ కుమార్ గౌడ్**





**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట మండల కురుబ,కురుమ కుల నూతన కార్యవర్గాన్ని ఎన్నిక జరిగింది స్థానిక వి.కోట వేణుగోపాల స్వామి ఆలయంలో సమావేశంలో వి.కోట మండల కురుబ,కురుమ సంఘం అధ్యక్షుడుగా విలేఖరి బాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,మండల యువజన అధ్యక్షుడుగా గాండ్లపల్లి గ్రామానికి చెందిన పవన్ కుమార్ గౌడ ఎన్నుకోవడం జరిగింది,కార్యదర్శిగా ఉమాపతినీ వీరందరిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం విలేఖరి బాలు మాట్లాడుతూ నాపై ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు నాపై మరింత బాధ్యత పెట్టారని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఇకమీద.ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి ముందుంటానని తెలియజేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు.

## ఆర్డిఓ కార్యాలయం వద్ద రైతన్నలు ధర్నా



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద పుంగనూరు మండలం గోపిశెట్టిపల్లి గ్రామస్తులు సుమారు 150 మంది ధర్నాకు సోమవారం పూనుకున్నారు, మా భూములు మాకే కావాలి అంటూ అందులో ఎటువంటి ఫ్యాక్టరీల నిర్మాణాన్ని జరగనివ్వమన్నారు, గ్రామస్తులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తరచూ పేపర్లలో మా గోపిశెట్టి పల్లి గ్రామానికి చెందిన వందలాది ఎకరాల్లో ఫ్యాక్టరీని నిర్మిస్తున్నట్లు ప్రకటనలు వచ్చాయని ఇంతవరకు తమ వరకు అధికారికంగా అధికారులు ఎవరు ఈ విషయమై ప్రస్తావన తీసుకురాలేదు, ఎన్నో దశాబ్దాలుగా తాత ముత్తాతల నుండి ఆ భూముల్లో సాగు చేసుకుంటున్నామని భూములు వదులుకోవడానికి మేము సిద్ధంగా లేమన్నారు, అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా వెనుకాడ బోమన్నారు. తదుపరి ఆర్డీవోకు వినతి పత్రం అందజేయడానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి వినతి పత్రం అందించారు.

## పాదయాత్రలో నారా లోకేష్‌ను యశ్వంత్ రెడ్డి

**తిరుపతి, మేజర్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజోలులో సోమవారం నుండి ప్రారంభమైన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ను టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి యశ్వంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు సైనికుల్లాగా శక్తివంచన లేకుండా పనిచేస్తానని నారా లోకేష్ కు యశ్వంత్ రెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు పనిచేయాలని పార్టీలో మీలాంటి యువకులకు సముచిత స్థానం ఉంటుందని నారా లోకేష్ యశ్వంత్ రెడ్డికి భరోసా కల్పించారు. యశ్వంత్ రెడ్డితో పాటు నారా లోకేషన్ కరిసిన వారిలో నరసింహ యాదవ్ సోదరుడు కృష్ణ యాదవ్ కూడా ఉన్నారు.



# నగర ప్రజా అభివృద్ధికి పాటుపడతాను

**- నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించిన డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి**




రిజిస్ట్రేషన్ ప్రక్రియను సాక్షి సంతకం చేస్తున్న దృశ్యం, ఆన్లైన్ ప్రక్రియకు వెలి ముద్ర వేస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించామని, వారికి ఇచ్చిన మాటను నిలబెడుతూ తిరుపతి నగర ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ అభివృద్ధితోపాటు ప్రజలందరికీ నిరంతర సేవకుడిగా ఉంటానని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. 22 ఏ క్రింద నగర పరిధిలోని తాతయ్యగుంట కట్ట భూములకు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సోమవారం డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సాక్షి సంతకం చేసి వారికి పత్రాలను అందచేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి మోసం చేసిందని గుర్తు చేస్తూ, నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేయుతతో నిషేదిత భూముల రిజిస్ట్రేషన్ ప్రకియ ప్రారంభించామని తెలిపారు. తాతయ్యగుంట కట్టకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్ ప్రకియ జరుగుతున్నదని, ఇప్పుడు చేయించే రిజిస్ట్రేషన్ పత్రాలనే మూల పత్రాలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించి రిజిస్ట్రేషన్ లు చేయరు అదంతా ఉత్తి మాటలని టిడిపి నమ్మించే ప్రయత్నం చేసిందని, ఆ అపోహలు తొలగిస్తూ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని తెలిపారు. తిరుపతి అభివృద్ధికై తామంతా నిరంతరం పాటుపడుతూనే వుంటామని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికా రెడ్డి, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసు యాదవ్, నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## అప్లైడ్ మాథెమాటిక్స్ విభాగంలో స్రవంతికి డాక్టరేట్ ప్రదానం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** తిరుపతి లోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అప్లైడ్ మాథెమాటిక్స్ విభాగంలో కె.స్రవంతి డాక్టరేట్ ను అందుకున్నారు. ఏ స్టడీ ఆన్ సం డామినేషన్ పారామీటర్స్ అండ్ టోపోలోజికల్ ఇండిసెస్ ఆఫ్ జి గీఎమ్‌బిఎమ్, ఎన్ గ్రాఫ్ అండ్ మోలిక్యూలర్ గ్రాఫ్స్ అనే అంశం పై శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.శివ పార్వతి పర్యవేక్షణలో కె.స్రవంతి సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి గాను డాక్టరేట్ ప్రధానం చేసినట్లు విశ్వవిద్యాలయ విభాగం తెలిపింది. డాక్టరేట్ అందుకున్న ఆమెను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి వీడ్కోలు పలికిన కలెక్టర్



**రేణిగుంట, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ముగించుకొని రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం అయిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్. ఈయనకు జిల్లా అధికారులు తిరుపతి కలక్టర్ వెంకట రమణ రెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తాడేపల్లి గుడెంలో కాణిపాకం వరసిద్ధుని ధర్మ ప్రచార రధం

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గణనాధుని ధర్మ ప్రచార రధం తాడేపల్లి గుడెం, గోపినాధ్ పట్నం తదితర ప్రాంతాలలో పర్యటించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ధర్మ ప్రచార రధం ఇన్ చార్జీ రమేష్, వేదపండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ నైపుణ్యాలను ప్రోత్సహించాలి

**: ఉపకులపతి భారతి**




వర్చువల్ సమావేశంలో మాట్లాడుతున్న విసి, ప్రొఫెసర్ దేపురు భారతి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** లెటర్ ఆఫ్ ఇంటెంట్ భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తలు, ఇతర కమ్యూనిటీ లబ్ధిదారుల మధ్య డిజిటల్ నైపుణ్యాలను ప్రోత్సహించడానికి భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ భారతి తెలిపారు. సోమవారం డైరెక్టర్ డాక్టర్ కియోంగ్ కో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో వైఫై కార్యకలాపాలను ప్రోత్సహించడంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఒక ముఖ్యమైన భాగస్వామి అన్నారు. మలేషియాలో వైఫై ప్రోగ్రామ్ విస్తరణలో ఎస్పిఎమవివి సహకారాన్ని అభినందించారు. భారతదేశంలో వైఫై 2.0 అమలుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేపురు భారతి తెలిపారు. యూనివర్శిటీ యువత, మహిళలకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలపై ఏపిసిఐసిటి సహకరిస్తుందన్నారు.

ఉమెన్ ఐసిటి ఫ్రాంటియర్ ఇనిషియేటివ్ అనేది యూఎన్ ఏపిసిఐసిటి ద్వారా 2016లో ప్రారంభించబడిన ఒక ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్, ఇది ఐసిటి వ్యవస్థాపకతలో మహిళా పారిశ్రామికవేత్తల సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా ఆసియా పసిఫిక్‌లలో మహిళల వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా వారి సంస్థలు మరింత ఉత్పాదకత సాధించగలవన్నారు. సమాజ అభివృద్ధికి అలాగే స్థానిక జాతీయ ఆర్థిక వ్యవస్థకు చురుకుగా దోహదపడతారు. ఏపిసిఐసిటి 2018 నుండి భారతదేశంలో వైఫై కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఎస్పిఎంవివితో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. ప్రొఫెసర్ విజయ లక్ష్మి, డీన్, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ కీలకమైన సంఘటన గురించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్పిఎంవివికి సహకరించినందుకు ఏపిసిఐసిటికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఛాన్సలర్ వైఫై కోర్ మెంబర్ ప్రొఫెసర్ వి.దుర్గాభవాని, ఏపిసిఐసిటి ప్రోగ్రాం ఆఫీసర్ నువాంకే వాంగ్తావాచై సిఐఆర్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఆర్.ఉష పాల్గొన్నారు.

## 98 డీఎస్సీ టీచర్లుచే అన్నదానం




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 98 డీఎస్సీ టీచర్లు చే సోమవారం కొమరగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 98 డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వెదురుకుప్పం ఉపాధ్యాయులు థాంక్యూ సీఎం పేరిట అన్నదానం చేశారు. తమకు ఉద్యోగాలు రావడానికి సహకరించిన సజ్జల రామకృష్ణారెడ్డి, కల్పలత రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆదిమూలం సురేష్, కమిటీ మెంబర్లు డొక్కా మాణిక్య వరప్రసాద్, బాలిరెడ్డి, పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి లకు 98 డీఎస్సీ తరఫున పుల్లూరు మురగారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాళహస్తి స్కిమ్స్ బి స్కూల్లో ఎంసీఏ, ఎంబీఏ తరగతులు, కరస్పాండెంట్ మిద్దెల హరి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలోని కాపు గున్నేరి సమీపంలో ఉన్న స్కిమ్స్‌లో ఎంసీఏ, ఎంబీఏ కళాశాలలో కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు తరగతులు ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. రఘురామరెడ్డి రిటైర్డ్ ప్రిన్సిపల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి డాక్టర్. సింహాద్రి అకౌంటెంట్ విచ్చేసి కరస్పాండెంట్ మిద్దెల హరితో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రఘురామ రెడ్డి మాట్లాడుతూ కృషి పట్టుదల అంకితభావంతో చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని తెలిపారు. మిద్దెల హరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ఏకాగ్రతతో శ్రద్ధ చూపినట్లయితే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. సీనియర్ జూనియర్ విద్యార్థులు చక్కటి సంబంధాలు కలిగి ఉండాలని డాక్టర్. బి .నాగార్జున అన్నారు. విద్యార్థులందరూ మానవ సంబంధిత విలువలను పాటించిన యెడల మంచి మార్గంలో పయనిస్తారని సింహాద్రి మన్యం అన్నారు. తరువాత ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి .గీతాదేవి, ఏ చెన్నకేశవులు, ముని హేమ కుమార్, డి.ఎడ్. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఏ. కుమార్, సీనియర్- ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వంగవీటి రాధాను కలిసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆయన్ని కలిసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కాపుసామాజిక వర్గ అభివృద్ధి, రాజకీయాల్లో కాపుల పాత్రపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. జనసేన, టిడిపిపొత్తు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తాజా రాజకీయ పరిణామాలు తదితర అంశాలువారిద్దరి మధ్య చర్చకు వచ్చాయి.

# ఆరోగ్య నడకకు ఆయన ప్రోత్సాహంఆదరణతో ఆదుకునే సేవా ఆయన నైజం

## - విస్తారా సేవకు రాజకీయ వేదిక నెక్కిన నాయకుడు - తిరుపతిలో బరిలో ఆర్కాట్ కృష్ణ ప్రసాద్




**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఆదరించి ఆత్మీయత ప్రోత్సహించే మనస్తత్వం ఆదరణ లేని వారిని అక్కున చేర్చుకుని నేనున్నానంటూ మనోత్సర్యాన్ని కలిగించే సేవా గుణంతో మానవత్వాన్ని చాటుతున్న మహోన్నత వ్యక్తి ఆర్కాట్ కృష్ణ ప్రసాద్... బ్రతుకుతెరువు కోసం టాటా డిష్ డిస్ట్రిబ్యూటర్ గా వృత్తిని సాగిస్తూ.. సేవా ప్రవృత్తిగా ఎంచుకొని నిరంతరం పేదలను ఆదరిస్తు అందరివాడుగా పేరుగాంచారు. సేవ శ్రమ, అంకితభావం మూర్తిబావించిన ఆయన ఎంత చదివాము...ఎంత సంపాదించాము...ఎంత ఎదిగాము అన్నవాటికి భిన్నంగా జీవన పయనం సాగిస్తూ నిరంతర సేవలతో అశేష ప్రజాదరణ పొందుతు మానవత్వం వ్యక్తిగా ఎదిగారు. సుమారు 20 సంవత్సరాలుగా సేవా దృక్పథంతో సొంత సొమ్ములు వెచ్చించి వేలాది మంది పేదలకు చేయూతనం నుంచి మంచి మనసులో గుర్తింపు పొందారు. కరోనా సమయంలో మనో స్థైర్యంతో ముందుకు అడువేసి నేనున్నానంటూ సుమారు 30 లక్షలకు పైగా ఖర్చు చేస్తూ పేద ప్రజలకు అనాథాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు చేయూతనందించి సేవా సైనికుడిగా నిలిచి పలువురు ప్రశంసలు అందుకున్నారు. సేవతో మొదలైన ఆయన ప్రస్థానం ఆరోగ్య నడకతో ప్రజలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ వాకర్స్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. సేవా మార్గదర్శకుడు పదానికి ఆర్కాట్ పేటెంట్ గా నిలిచారు. పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలలో అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ వాటి అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అంటే ప్రజల్లో ఓ సేవకుడిగా గుర్తింపు పొందారు. ఆర్కాట్ జీవన పయనం ఇలా.... తిరుపతిలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆర్కట్ కన్నయ్య, కుమారి దంపతులకు జన్మించిన సుపుత్రుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పరోపకారాన్ని తండి నుంచి పునికిపుచ్చుకున్న ఆయన పాఠశాల స్థాయి నుంచి సహామిత్రులకు, తోటి విద్యార్థులకు తన వంతు సహాయం చేయడం ప్రారంభించారు. అనంతరం మాజీ ఐఏఎస్ అధికారి రామిరెడ్డి, దేవరాజులు స్ఫూర్తితో వాకర్స్ అసోసియేషన్ లో అడుగుపెట్టి తిరుపతి నగరంలోని వాకర్స్ అసోసియేషన్లకు తన సేవలను అందించి మన్ననలను పొందారు. కాపునాడు నేతగా యునైటెడ్ ఇంటర్నేషనల్ కాపు క్లబ్, ప్రతినిధిగా సేవా సంస్థ లయన్స్ క్లబ్ ప్రతినిధిగా, పయనం కొనసాగిస్తూ నిస్వార్ధ సేవలతో ఆదరణ కల్పించారు. ఆర్కాడ్ కృష్ణ ప్రసాద్ ప్రజాసేవను



గుర్తించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తోట చంద్ర శేఖర్ పిలుపుతో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నేతగా రాజకీయ ప్రస్థానం కి ఆయన నాంది పలికారు. బిఆర్ఎస్ లో చురుకై నపాత్ర పోషిస్తూ ఆంధ్రప్రదేశ్లో ఆ పార్టీ మరింత విస్తరణకు ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు. సేవా సైనికుడుగా, వివిధ సేవా సంస్థల ప్రతినిధిగా, కుల సంఘాల ప్రతినిధిగా, ఆయన అందిస్తున్న సేవాస్ఫూర్తిని ప్రజానీకం కొనియాడుతూ ప్రశంసలు కురిపిస్తున్నారు. నిస్వార్థ సేవతో ప్రజలను మరింత కృషి చేయాలని ఆలోచనతో ఆర్కట్ కృష్ణ ప్రసాద్ రానున్న ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి సైతం సంసిద్ధమవుతున్నారు. ప్రజాసేవ కుడుగా అశేష జనాదరణ పొందిన ఆర్కట్ కృష్ణ ప్రసాద్ రాజకీయరంగంలోనూ అదే ప్రజాదరణతో విజయ్ పదంలో నడవాలని ఆకాంక్షిద్దాం.






# రోజు రోజుకి గుట్టలు మాయం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కత్తర పల్లి గ్రామం డంపింగ్ యార్డ్ సమీపంలో



ఉన్న గప్తి తిప్ప గుట్ట (సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణం) పైన ఉన్న గుట్ట కలదు. అయితే ఈ గుట్టను మాయంచేసే దానికి జీలావారి కంద్రిగ, కత్తిరపల్లెకి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు రోజు రోజుకి హిటాచీ, జెసిబిలు పెట్టి గుట్టను మాయం చేస్తున్నారు అని స్థానికులు వాపోతున్నారు. మండలంలోని రైతులకు సాగునీరు అందించే కృష్ణాపురం ప్రాజెక్టు నుంచి ఇరిగేషన్ కెనాల్ కాలువ ఆ గుట్టకి ఆనుకునే ఉన్నది. ఈ కాలువ ద్వారా జీల వారి కండ్రిగ, మునిరెడ్డి కండ్రిగ, కుమ్మరగుంట, చింత మండి, కృష్ణ సముద్రం గ్రామాల్లోని రైతులకు సాగునీరు అందిస్తున్నది. అయితే ఈగుట్టను తొవ్వేయడం వల్ల ఆ కాలువ పూడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు వాపోయారు. గుట్టను ఇరువైపులా నెలలుగా తవ్వుతున్న రెవెన్యూ అధికారులు పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించారని స్థానికులు కోరుతున్నారు.



## ఓం శక్తి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు కొత్తయిండ్లు దండుపాళ్యం రోడ్డులో వెలసియుండు ఓం శక్తి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఓం శక్తిఅమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి 11కలిశాలు,108 మంత్రోత్స హోమంతో ఓంశక్తి భక్తులచే ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహిచారు.తమిళనాడులో వెలసియుండు శ్రీమేల్ మరువత్తూరు శక్తి అమ్మవారికి జరుగు పూజ కార్యక్రమాలు యధావిధిగా పలు ఓంశక్తి ఆలయాల్లో నిర్వహించడం ఆనవాయితిగా జరుగుతున్నది.అందులో భాగంగానే సోమవారం నాడు శ్రీ ఓం శక్తి ఆలయంలో అమ్మరికి భక్తులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీసభ్యులు, ఓంశక్తి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

# రోడ్లపై అబద్ధాలు మాని ఆలోచించుకోవాలని హితవు

**మీ ప్రభుత్వంలో రోడ్లకు ఒక్క రూపాయి మంజూరు చేసింటే ఇప్పుడే ఎమ్మెల్యే పదవికి రాజీనామా - మాజీమంత్రి పై మండిపడ్డ ఎమ్మెల్యే వెంకటే గౌడ**

**పలమనేరు మేజర్ న్యూస్**
నియోజకవర్గం లో టీడీపి మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యం లో ఇంటింటికీ తెలుగుదేశం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఆదివారం గంగవరం మండలం లోని మేలుమాయి పంచాయితీ పర్యటిస్తూ వైసీపీ ప్రభుత్వం పై రోడ్లు పరిస్థితి పై తీవ్రంగా పలు ఆరోపణలు చేశారు.దానికి దీటుగా పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో తమ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...టీడిపి హయాంలో 2019 లో నీవు మంత్రిగా ఉన్నప్పుడు వి ఐ పి గ్రాంట్స్ క్రింద ఏసీయన్ బ్యాంకు ద్వారా రోడ్లు మంజూరు అయిన వాస్తవమేనని,టెండర్లు ఆయన బినామీకీ ఇచ్చింది కూడా వాస్తవమేనని,బినామీ సబ్ కాంట్రాక్టర్ ను కూడా పనులు అప్పజెప్పిన విషయం కూడా వాస్తమేన్నారు.నిధులు మంజూరు అయిన కూడా నీ బినామీ ద్వారా సబ్ కాంట్రాక్టర్ కు ఇవ్వకుండా పనులను ఆపిన నీవు నిందలు మా పై వేయడం సిగ్గు చేటున్నారు.నీకు దమ్ముంటే ప్రమాణానికి నువ్వు సిద్ధమా.. ఎక్కడ ప్రమాణం.చేయమన్నా నేను రెడీ అని అమరనాథ రెడ్డి కి సవాల్ విసిరారు.నా హయాంలో ఎవరికైనా రోడ్ల బిల్లులు రాకుంటే మా ముఖ్యమంత్రి తో మాట్లాడి 15 రోజుల్లో ఇప్పిస్తా.. నీ బినామీ కాంట్రాక్టర్ నుండి సబ్ కాంట్రాక్టర్లకు నువ్ ఇప్పిస్తావా? మరో సవాల్ విసిరారు.2018 లో క్రైగల్ నుంచి రామసముద్రం వరకు రోడ్ల నిర్మాణం కు నీవు మంత్రిగా ఉన్నప్పుడే నీ సొంత తమ్ముడు శ్రీనాథరెడ్డి కి టెండర్ ఇప్పించుకుని 2019 లో ఎన్నికల లో ఓడిపోయినా తరువాత పనులు ఆపేసి చేయని పనులకు బిల్లులు పెట్టుకున్నావని ఆ బిల్లులు



కూడా జూలై 25 న సుమారు 80 లక్షలు మీ తమ్ముడు అకౌంట్ లోకి మంజూరు చేసిన ఘనత మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తెలిపారు . రోడ్లపై రోజుకో చోట.. పూటకో మాట మానుకో అని ఇంటింటికీ కార్యక్రమం తీసేసి రోడ్ల గురించి వివరణ కార్యక్రమం అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు కలలో కూడా రోడ్లే గుర్తుస్తున్నట్లుంది.ఎన్నికల్లో తేల్చుకుందాం.. నువ్ చేసిన అభివృద్ధి చూపి ఓట్లు అడుగే ధైర్యం నీకు ఉందా అని ప్రశ్నించారు. పలమనేరు నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసి, తర్వాత చేతులెత్తేసిన వ్యక్తివి నువ్వు.. టీడీపీ హయాంలో శిలాఫలకాలకే. పరిమితమైన అభివృద్ధి మా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాకే నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత పలమనేరు నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్ధం నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు, తారు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.రోడ్లపై అసత్యాలు మాట్లాడం సిగ్గులేదా?? మీ ప్రభుత్వంలో రోడ్లకు ఒక్క రూపాయి మంజూరు చేసింటే ఇప్పుడే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను.. ప్రమాణానికి నువ్వు సిద్ధమా?? ఎక్కడ ప్రమాణం.చేయమన్నా నేను సిద్ధం..నువ్వు సిద్ధమా? అని ప్రశ్నించారు.మళ్ళీ వస్తా అంటూ కలలు కంటున్నావు.. జన్మలో ఇక అధికారంలోకి మళ్ళీ రావు.. నీకు ఎక్స్‌పయిరి డేట్ అయిపోయింది..పలమనేరు నియోజకవర్గంలో మళ్ళీ వైయస్ ఆర్ కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతానని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మండి సుధా, గిరి రాజారెడ్డి, ప్రహ్లాద, మోహన్ రెడ్డి ,రహీం ఖాన్ ,చంద్రప్ప, హైదర్, చలపతి రెడ్డి, రమేష్ రెడ్డి, శ్యామ్ సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## వేడుకగా మహా చండీహోమం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో సోమవారం మహా చండీ హోమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హోమ మండపానికి అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి ఉదయం 9 గంటలకు అర్చక పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ మహా చండీ హోమం శాస్త్రోక్తంగా చేపట్టారు. అనంతరం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో మహా చండీ హోమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని కొలిచి పూజలు చేశారు. హోమ పూజలో పాల్గొని భక్తులకు పసుపు, కుంకుమ, కండువ, జాకెట్, అమ్మవారి ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన పాత్రికేయులను స్మరించుకున్న ప్రెస్ క్లబ్ కమిటీ

**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్ :** స్థానిక తిలక్ రోడ్డు , టీటీడీ వారి , శ్రీదేవి కాంప్లెక్స్ లోని తిరుపతి ప్రెస్ క్లబ్ నందు , సోమవారం స్వర్గీయ సీనియర్ జర్నలిస్టులు జి ఆర్ నాయుడు , మించల రవి , ఆవుల నాదముని యాదవ్ , స్పోర్ట్స్ శ్రీను ల చిత్రపటాలకు పూలమాల వేసి పత్రికా రంగానికి వీరు చేసిన సేవలను వివరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. అంజలి ఘటించిన వారిలో. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జోగిరెడ్డి భాస్కర్ రెడ్డి , బాలచంద్ర , ప్రెస్ క్లబ్ సభ్యులు శివయ్య , గోపాలకృష్ణయ్య , దామోదర్ నాయుడు , ప్రసాద్ లతోపాటు ప్రెస్ క్లబ్లో ప్రెస్ మీట్ కు సోమవారం విచ్చేసిన మాజీ ఎంపీ చింతామోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.




## ప్రపంచీకరణతో ఆధునీకరణకు తిలోదకం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ప్రపంచీకరణ ఆధునీకరణను ప్రభావితం చేస్తుందని ఆచార్య మధు జ్యోతి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో పోపూరి వేంకట సుబ్బారావు స్మారక ధర్మనిధి సదస్సు సోమవారం సావేరి సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు, డీన్ డెవలప్మెంట్ ఆచార్య కొలకలూరి మధు జ్యోతి అధ్యక్షత వహించారు. 1984- 85 లలో గోర్బ చోవ్ ప్రవేశపెట్టిన ఆర్థిక వ్యవస్థను, నిర్మాణం సరళీకరణాల గురించి చెప్పారు. ప్రపంచీకరణ ఆధునీకరణను ప్రభావితం చేస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్న రోజుల్లో, దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సరళీకరణ ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ (ఎల్పిజి) లను ఈ దేశం పాటించిన ఆర్థిక విధానాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య దేటటపూరు భారతి మాట్లాడుతూ ప్రపంచీకరణ స్త్రీ స్వాతంత్ర్యాన్ని పెంచుతుందని, సామాజిక ఆంక్షలు తొలగిపోయాయని చెప్పారు. అలాగే ప్రపంచీకరణ వల్ల పురుషాధిక్యంలో స్త్రీలు మగ్గుతున్నారని, ఆధునికంలో మంచికంటే చెడు ఎక్కువగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ఆధునీకరణ ముసుగులో ప్రపంచీకరణ స్త్రీని కనుమరుగు చేసే ప్రమాదం పొంచి ఉందని తెలియజేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రసిద్ధ రచయిత్రి ఓల్గా మాట్లాడుతూ తమ తండ్రి శ్రీపోపూరి వేంకట సుబ్బారావుతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ప్రపంచీకరణ వల్ల జరిగే అనుకూల, ప్రతికూల అంశాలను గురించి తెలిపారు. దీనివల్ల స్త్రీ అభివృద్ధి చెందుతూనే హింసకు గురవుతున్నట్లు కూడా పేర్కొన్నారు. తెలుగు అధ్యయన శాఖ వారు ఈ కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సదస్సు సంచాలకులు డాక్టర్.వై. సుభాషిణి సదస్సు ఉద్దేశాన్ని తెలుపుతూ 1960 లో ఇందిరా గాంధీ తొలి మహిళా ప్రధానమంత్రిగా రాజ్యం ఏలడం, పార్లమెంటు అధ్యక్షురాలిగా మీరా కుమారి మరెందరో మహిళలు ఎదిగారు. నేడు ప్రపంచీకరణ స్త్రీలకు స్వేచ్ఛను పెంచిందని దీని ద్వారా ఏర్పాటు చేసిన చట్టాలు స్త్రీలకు మేలు కలిగిస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ రచయిత డా. డి. దీర్ఘాసి విజయ భాస్కర్ ప్రపంచీకరణ నేపథ్యం %ళి%కవిత్వం-నాటకం%రి% - స్త్రీ అనే అంశం గురించి మాట్లాడుతూ స్త్రీ ఎప్పుడైతే బాగుంటుందో అప్పుడే ఆ సమాజం బాగుంటుందని, భారతదేశం అనేక మతాల సమ్మేళనం అని అన్నారు. మరొక వక్త శ్రీ కుప్పిలి పద్మ అంతర్జాలంలో ప్రపంచీకరణ నేపథ్యం%ళి%కథ- నవల%రి%- స్త్రీ అనే అంశం గురించి మాట్లాడుతూ ఓల్గా స్త్రీవాదం రచయిత్రులకు దిక్సూచిగా పేర్కొన్నారు.

అనంతరం అంతరిక్ష పరిశోధనా రంగం స్త్రీలు" అనే అంశంపై నిర్వహించిన కవితలు పోటీల్లో డి.అంజూరి హోమియోపతి మెడికల్ కళాశాల కడప, మొదటి బహుమతి 3500, సి. హెచ్ రవి సిటీ కళాశాల హైదరాబాద్ రెండవ బహుమతి 2500, జి.వాణి శ్రీపద్మావతి మహిళా కళాశాల, మూడవ బహుమతి 2000, బి. భారతి బాయి పెదవడ్లపూడి గ్రామం, ప్రోత్సాహక బహుమతి 1000, సి.హెచ్, కె. శిరీష, బిపిటి ఫోర్త్ ఇయర్ కస్తూరి ఫిజియో థెరపీ కళాశాల అనంతపురం ప్రోత్సాహక బహుమతి 1000 తో పాటు సర్టిఫికెట్లను, జ్ఞాపికను పొందారు.ఈ కార్యక్రమానికి డా.డి.యువశ్రీ ఆహ్వానం పలికి వక్తలను పరిచయం చేశారు. పరిశోధక విద్యార్థి ఎన్. సుమలత వందన సమర్పణ చేశారు. వివిధ విభాగాల ఆచార్యులు, విద్యార్థినిలు, సాహితీ ప్రియులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం కారణంగా సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ సస్పెన్షన్

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**
చిత్తూరు నగర పాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్, ఎఫ్ 1గా విధులు నిర్వహిస్తున్న డి.ప్రకాష్ ను సస్పెండ్ చేస్తూ నగర కమిషనర్ డా. జె అరుణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య విభాగం శాఖలో కార్మికురాలు వసంత మృతి చెందడంతో ఆమె కుమారుడు హేమంత్ కుటుంబ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కుటుంబ పెన్షన్ దరఖాస్తును సకాలంలో పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అనేక ఫిర్యాదులు రావడంతో సంబంధిత ఎఫ్1 క్లర్క్ డి. ప్రకాష్ ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఈ1 క్లర్క్ ఎం.సురేష్ కుమార్ కు ఎఫ్ 1 బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగ విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని, సకాలంలో పనులు పూర్తి చేయాలని సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు.